మహాభారతంలో...

# ఇవి మీకు తెలుసా..!?

డాక్టర్ గుంజి వెంకటరత్నం

ఎమెస్కో

# విషయసూచిక


1. “మాండవ్య మర్యాద” బాలనేరస్థుల పాలిటి వరమా?
2. శ్వేతకేతు మర్యాద ప్రాచీన సమాజంలోని స్త్రీ పురుష సంబంధాల నియంత్రణమా?
3. దీర్ఘతముడి శాపం భారత స్త్రీల పాలిట పాపంగా పరిణమించిందా?
4. ధర్మరాజు జూద వ్యసనపరుడా?
5. ద్రౌపది ధర్మవిజితయా? అధర్మవిజితయా?
6. మద్యపానం మహాభారత కాలంలోనే నిషేధింపబడిందా? ఎవరు నిషేధించారు? ఎందుకు నిషేధించారు?
7. అర్జునుడు ఖాండవ గృహాన్ని నిర్మించి తన ప్రాణం మీదికి తెచ్చుకున్నాడా?
8. పాండవులను వారణావతానికి పంపడం, వారి సమూల నిర్మూలనకు పన్నాగమా?
9. గొడుగులు, చెప్పులు దినకర చిత్త సృష్టములా?
10. పాండవులెక్కడ జన్మించారు? హస్తినా పురానికి ఎలా చేరారు? అప్పటికి వారి వయసెంత?
11. వ్యాసుడు జరిగిపోయిన మహాభారత కథను చెప్పాడా? లేదా దానిని ఊహించి వ్రాశాడా?
12. ధర్మం అధిక్షేపింపబడుతుందా? దానిని పండితులామోదిస్తారా?
13. భీష్ముడు శరతల్పగతుడెందుకైనాడు? అంపశయ్యపై ఎన్నాళ్ళుండినాడు? ఎందుకున్నాడు? ఎప్పుడు మరణించాడు?
14. అర్జునుడు కురుక్షేత్ర మహా సంగ్రామంలో పాశుపతాస్త్రాన్ని ప్రయోగించాడా?
15. అశ్వత్థామ మాత్సర్య పూరితుడా? శ్రీకృష్ణుడితో యుద్ధం చేయాలను కున్నాడా?

ఆయన కోరిక తీరినదా? చివరికేమయింది?

16. సారమేయ మహాప్రస్థాన పరమార్థం సకల జీవ కారుణ్య నిరూపణమా?

17. యాదవ వినాశనం విధి ఆడించిన వింత నాటకమా?

18. భగదత్తుడు అర్జునుడిపైన ప్రయోగించిన అంకుశాన్ని శ్రీకృష్ణుడెందుకు తన హృదయంలో నిలుపుకున్నాడు? దీని వెనుకనున్న దేవగుహ్య మేమిటి?

29. కర్ణుడికి తెలుగునాట గల పేరు ప్రఖ్యాతులకు ఆయనెంత వరకు అర్హుడు? ఈ విషయంలో మహాభారతం ఏమి చెపుతున్నది?

20. ఉదంకమేఘాలు శ్రీకృష్ణ సృష్టములా? ఎందుకు సృష్టించాడు? ఎప్పుడు సృష్టించాడు? వాటి ప్రత్యేకత ఏమిటి?

21. ద్రోణుడు దుర్యోధనుడికిచ్చిన వరమనే ఉచ్చులో చిక్కుకొని అవమానాల పాలై చివరకు విఫల మనస్కుడై మరణించాడా?

22. పాండవుల అజ్ఞాత వాస విషయంలో దుర్యోధనుడి సందేహం తీరిందా?

23. అభిమన్యు వధకు కారణం ద్రోణాదులా? సైంధవుడా? సంశప్తకులా? అర్జునుడు ప్రతిజ్ఞ చేసి మరీ సైంధవుణ్ణే ఎందుకు చంపాడు?

24. కురు సామ్రాజ్యానికి వారసులు పాండవులా? కౌరవులా? తనది కాని రాజ్యానికి ధృతరాష్ట్రుడెలా రాజయ్యాడు? దుర్యోధనుడెలా రారాజయ్యాడు?

25. సామాజిక ధర్మ నిరూపణమే, ధర్మరాజు అవతార పరమార్థమా?

26. ఇంద్రుడు కర్ణుని కవచ కుండలాలను హరించుటలో అసలు రహస్య మేమిటి? అర్జునుడి విజయమా? కర్ణుడి మరణమా?

27. నరనారాయణుల అవతార తత్త్వమే, కురుక్షేత్ర మహా సంగ్రామం యొక్క పరమార్థమా?

# 1. “మాండవ్య మర్యాద” బాలనేరస్థుల పాలిటి వరమా?

మన దేశంలో ఈనాటి శిక్షాస్మృతి ననుసరించి బాల నేరస్థులకు వయోపరిమితి ఉన్నది. బాల్యంలోనున్న బాల బాలికలు చేసే నేరాలకు సాధారణంగా అందరికి విధించే శిక్షలుండవు. బాల్యావస్థలో చేసే నేరాలు, తెలియక చేసే దోషాలుగా పరిగణించి వారిని ప్రత్యేకంగా చూడడం జరుగుతున్నది. అయితే ఈ నియమం ఎప్పటి నుండి లోకంలో ఉన్నది? మహాభారత కాలానికి ముందు ఈ నియమం లేదా? ఉంటే మాండవ్యుడు తన మర్యాద (మాండవ్య మర్యాద) నెందుకు ప్రకటించవలసి వచ్చింది? అసలీ మాండవ్యుడెవడు? ఆయనకూ బాల నేరస్థుల వయోపరిమితికి ఉన్న సంబంధమేమిటి? ఈ ప్రశ్నలన్నిటికి సమాధానాలు తెలిస్తే గాని, ఈ లోగుట్టు పూర్వాపరాలు మనకు తెలియవు. అవి తెలియాలంటె మాండవ్య మహర్షి చరిత్ర స్థూలంగానైనా తెలియాలి.

మాండవ్యుడు ఒక మహర్షి. ఆయన అడవిలో ఆశ్రమం నిర్మించుకొని, మౌన వ్రతం పూని తపస్సు చేసుకుంటూ ఉండేవాడు. ఒక రోజు కొందరు దొంగలు రాజుగారి సంపదలు దొంగిలించి పారిపోయి వచ్చి మాండవ్య మహర్షి ఆశ్రమంలో దాగారు. దొంగల వెంటనంటి వచ్చిన భటులు ఆ విషయమై మహర్షినడగ్గా, మౌన వ్రతంలోనున్న ముని బదులు చెప్పలేదు. భటులు ఆశ్రమమంతా వెదికి దొంగలను పట్టుకొన్నారు. మౌనవ్రతంలోనున్న మునిని కపట వేషధారిగా భావించి ఆయన్ను కూడా పట్టుకొని పోయి రాజుకు అప్పగించి జరిగినదంతా చెప్పారు. రాజు కూడా ముని విషయంలో అపార్థం చేసుకొని ఆయనకు ‘శూలప్రోత’ మనే దండన విధించాడు. (శూలప్రోతమంటె శూలంలో మనిషిని నిలువునా దిగవేయడం). మహర్షి దానిని మౌనంగా భరించి, అంతటి బాధలోను తపస్సు చేయసాగాడు.

ఒకరోజు రాత్రి కొందరు మునులు పక్షుల రూపంలో వచ్చి మాండవ్యుని పరామర్శిస్తూ, నీయంతటి తపోధనుడి కింతటి ఘోర దండన ఏమిటని అడిగారు. అందుకాముని ‘ఎవరు చేసిన కర్మ ఫలాలను వారే అనుభవించాలి గదా! నేను చేసిన కర్మ ఫలాన్ని నేనే అనుభవిస్తున్నాను’ అని చెప్పాడు. ఈ మాటలు ఆ ప్రాంతంలో